విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 23, జూన్ -2025 4 పేజీలు

మంత్రి నారాయణతో సమాచార శాఖ అధికారుల భేటి

విశాలాంధ్ర-నెల్లూరు : రాష్ట్ర పుర పాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి శివ శంకర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. డిఐపిఆర్ఓ గా బాధ్య తలు చేపట్టిన శివశంకర్రావు ఆదివారం మంత్రి నివా సంలో మంత్రి నారా యణను కలిసి పుష్పగుచ్చం అంద జేశారు. ఈ సందర్భంగా మంత్రి డిఐ పిఆర్ఓ శివశంకర్‌ను అభినందించి, మీడియాను సమన్వయం చేసు కుంటూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సమాచార శాఖ బాగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. నరసరావుపేట నుంచి బదిలీపై నెల్లూరు కార్యాలయంలో విధుల్లో చేరిన డివిజనల్ పిఆర్ఓ రవికుమార్ కూడా మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

30వ తేదీలోగా రొట్టెల పండుగ ఏర్పాట్లు పూర్తి కావాలి : మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మతసామరస్యానికి, సర్వమత సమానత్వానికి ప్రతీకైన బారాషహీద్ రొట్టెల పండగకు రాష్ట్ర నలుమూలన నుంచే కాకుండా దేశ విదేశాల నుండి విచ్చేసే భక్తులకు పూర్తి సంతృప్త స్థాయిలో సేవలందించేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సూచించారు.ఆదివారం నగరంలోని బారాషహీద్ దర్గా ఆవరణలో జులై 6 నుండి ప్రారంభమయ్యే ప్రపంచ ప్రసిద్ధ రొట్టెల పండుగ ఏర్పాట్లు గురించి రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా అధికారులు తయారుచేసిన ముందస్తు ప్రణాళిక గురించి మంత్రి తెలుసుకుని పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ఘన చరిత్ర కలిగిన రొట్టెల పండుగకు లక్షలాది భక్తులు విచ్చేస్తారని అందుకు అనుగుణంగా పారిశుధ్య%శీ%, పరిశుభ్రమైన నీటితో స్వర్ణాల చెరువు, దర్గా ప్రాంగణ పరిసరాలు అత్యంత హైజినిక్ వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కులమతాలకు అతీతంగా, కోరిన కోర్కెలు నెరవేరతాయనే నమ్మకంతో స్వర్ణాల చెరువులో రొట్టెల మార్పిడి చేసుకునే భక్తులకు పరిశుభ్రమైన నీరు ఉండటం అత్యంత ఆవశ్యకమన్నారు. గతంలో దుర్గంధ పూరిత నీటితో అభివృద్ధి లేని పరిస్థితి నుండి ఘాట్ అభివృద్ధి, చెరువులో పరిశుభ్రమైన నీరు, అలాగే మొబైల్ టాయిలెట్ ఏర్పాట్లు వంటి చర్యల వల్ల భక్తుల తాకిడి ఏడాదికేడాది పెరిగిందన్నారు. అదేవిధంగా ఘాట్లను నిరంతరం పరిశుభ్రంగా ఉంచేందుకు పంపింగ్ మిషన్లను

2

నెల్లూరు ప్రజలంటేనే అభిమానం -మంత్రినారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా సుపరిపాలన అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. విశాఖపట్నంలో యోగాంధ్ర కార్యక్రమం ముగించుకున్న వెంటనే నెల్లూరుకు చేరుకుని పట్టణంలోని పలు ప్రాంతాల్లో మంత్రి నారాయణ సుడిగాలి పర్యటన చేశారు. నెల్లూరు నియోజకవర్గం పరిధిలోని 6వ డివిజన్ పప్పుల వీధిలో ఆధునీకరించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ పార్కును మంత్రి అట్టహాసంగా ప్రారంభించారు. అన్ని హంగులతో పార్కును సిద్ధం చేసిన మంత్రికి స్థానికులు, చిన్నారులు కృతజ్ఞతలు తెలియజేశారు. దీంతో కాసేపు మంత్రి నారాయణ పిల్లలతో సరదాగా గడిపారు. పిల్లలకు చాక్లెట్లు

2

ఎన్‌సిసి క్యాంపుల ప్రధాన లక్ష్యం దేశ సేవ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : 10 ఆంధ్ర నేవెల్ యూనిట్ ఎన్సిసి నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొదంగవే ఆధ్వర్యంలో తొమ్మిదవ ఎన్ సి సి నేవల్ వార్షిక శిక్షణా శిబిరం కోట మండలం విద్యానగర్ లోని నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో జూన్ 20వ తేదీ నుంచి 29 జూన్ 2025 వరకు నిర్వహించబడుతున్న విషయం విధితమే.ఈ శిక్షణా శిబిరానికి గుంటూరు ప్రకాశం నెల్లూరు చిత్తూరు కడప కర్నూలు అనంతపురం జిల్లాలకు సంబంధించి వివిధ కళాశాలలు, ఉన్నత పాఠశాలల ఎన్సిసి నేవల్ జూనియర్ డివిజన్ జూనియర్ వింగ్ సీనియర్ డివిజన్ సీనియర్ వింగ్ క్యాడెట్లు 600 మంది హాజరయ్యారు.ఈ సందర్భంగా క్యాంప్ కమాండెంట్,లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొదంగవే ఈ శిక్షణా శిభిరం గురించి మాట్లాడుతూ కేడేట్లను దేశ ఉత్తమ పౌరులుగా భావి భారత వీర సైనికులుగా తీర్చిదిద్దే క్రమంలో

2

ముమ్మరంగా కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు పర్యటన

విశాలాంధ్ర-కావలి :కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి,రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు ఆదివారం కావలి పట్టణంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు..కావలి పట్టణంలో వివిధ పత్రికల్లో విలేకరిగా 40 సంవత్సరాల నుండి పనిచేస్తున్న వార్త సీనియర్ జర్నలిస్ట్, ఆర్యవైశ్య నాయకులు ఓలేటి నాగేశ్వరరావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి,రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు ఆదివారం నాగేశ్వరావు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నాగేశ్వరావు కుటుంబానికి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. తన కలం ద్వారా అనేక సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరింప చేశారని అన్నారు. ఒక మిత్రుడుగా అనేక సలహాలు అందించేవాడని తెలిపారు. నాగేశ్వరరావు లేని లోటు వ్యక్తిగతంగా తనకు కూడా లోటని తెలిపారు... అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి, కావలి వాసి షేక్ ఖాదర్ భాషా కుటుంబ సభ్యులను కావలి ఎమ్మెల్యే దగు మాటి వెంకట క్రిష్ణారెడ్డి,రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు

2

దశాబ్దాల చరిత్ర..అభివృద్ధికి నోచుకోని వైనం

కష్టాలకడలిలో రాపూరు డిగ్రీ కళాశాల

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు పరిసర ప్రాంతాల పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలన్న సత్సంకల్పంతో 1992 వ సంవత్స రం లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నేదురుమల్లి జనార్దన్ రెడ్డి ముఖ్య మంత్రి హయాంలో జిల్లా కలెక్టర్ కే. రాజు, ఎంపీ కుడుముల పద్మశ్రీ లాంచానంగా రాపూరులో డిగ్రీ కళాశాలను ప్రారంభించారు. దాదాపు నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ కళాశాల అవసాన దశలో, సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. అభివృద్ధి ఊసే లేదు, రక్షణ అసలే లేదు. రాపూరు నుండి మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న కళాశాల స్థాపించి 35 సంవత్సరాలు అయినా నేటికీ సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. ప్రస్తుతం ఉన్న బి.ఏ, బికామ్ కోర్సులకు తోడుగా బిఎస్సి కంప్యూటర్స్ కోర్సును ప్రవేశ పెట్టారు. కానీ రాపూరు మండలానికి చెందిన ఒక దాత సుమారు రూ. 3.50లక్షల విలువ గల పది అధునాతన కంప్యూటర్లు విరాళంగా అందజేశారు. అయితే ప్రభుత్వం కంప్యూటర్ లెక్చరర్ పోస్ట్ భర్తీ చెయ్యక పోవడంతో ఆ కంప్యూటర్లు నిరుపయోగామయ్యే అవకాశం ఉంది. దాదాపు పది ఎకరాల విస్తీర్ణంలో చుట్టూ అటవీనిర్మానుశ్య ప్రదేశంలోని ఈ కళాశాల ఇంతవరకు చుట్టూ పక్కల ప్రహరీ కట్టిన పాపాన పోలేదు. దీంతో విష సర్పాలు, కుక్కల బెడద, కోతులు తరగతి గదుల్లోకి వస్తున్నాయి. వాచ్‌మెన్ పోస్ట్ లేకపోవడంతో రాత్రి పూట ఆకతాయిలకు, మందుబాబులకు అడ్డాగా మారి పోయింది. ఉదయం విద్యార్థుల కళాశాలకు వచ్చే సమయానికి కళాశాల పరిసరాలు మందు బాటిళ్లతో దర్శన మిస్తున్నాయి. కొంత మంది దాతల సాయంతో సిసి కెమెరాలు ఏర్పాటు చెయ్యగా వాటిని కూడా కొంత మంది ఆకతాయాలు ధ్వంసం చెయ్యడం, మరికొన్ని దొంగలించుకు పోయారు. అప్పటికి ఇక్కడి అధ్యాపకులు కొంత సొంత నిధులతో వాచ్మెన్‌ను నియమించగా కొంత మంది మందుబాబులు అతన్ని కొట్టి గాయపరిచారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు మొత్తం గదులన్నీ నీటిమయమై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో వున్న ప్రిన్సిపాల్‌లో ఒకరు యూజిసి నిధులను దుర్వినియోగం చేసిన ఆరోపణలు ఉండడంతో ఈ కళాశాల అభివృద్ధికి నోచుకోలేదనే వాదనా వినిపిస్తుంది. బాలికలకు మరుగుదొడ్లు ఉండగా, విద్యార్థులకు, అధ్యాపక బృందానికి మరొక మరుగుదొడ్డి లేని కారణంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ డిగ్రీ కళాశాల మొత్తం సామర్థ్యం రెండు గ్రూపులు, మూడు సంవత్సరాలు కలిపి 300 మందిని చేర్చుకొనే అవకాశం ఉంది. అయితే ప్రతి సంవత్సరం 100 మందిలోపే విద్యార్థులు ప్రవేశాలు ఉంటున్నాయి. మండలం చుట్టూ పక్కల గల అనేక గ్రామాలలో విద్యార్థులు ఉన్నా కూడా వసతుల లేమి, అటవీ ప్రాంతం అనే అపోహ వలన బయటి ప్రాంతాలకు చదువులకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారు. బలమైన అధ్యాపక బృందం ఉన్నా కూడా ఇలా సమస్యల వలయంలో ఉండడం వలన ప్రవేశాలకు వెనకడుగు వేస్తున్నారు. దాతలు, పూర్వ విద్యార్థుల సహకారం కావాలని ప్రిన్సిపాల్ వి. హనుమంతయ్య తెలిపారు. కన్న తల్లి వంటి ఈ కళాశాల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి పూర్వవిద్యార్థులు, దాతల సహకారం అవసరమని ప్రిన్సిపాల్ వి. హనుమంతయ్య విజ్ఞప్తి చేసారు. ప్రస్తుత విద్యా ప్రమాణలలో పోటీ ప్రపంచంలో కాలానుకనుగుణంగా విద్యా వ్యవస్థ ఆధునీకరణ ముఖ్యం. ఈ విద్యా సంవత్సరం లో అయినా సమస్యలు పరిష్కారమై గ్రామీణ ప్రాంత, పేద విద్యార్థులకు ఆధునీకర విద్యా నైపుణ్యాలను అందించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పెంపొందిచవచ్చుని ప్రిన్సిపాల్ తెలిపారు.

నెల్లూరు ప్రజలంటేనే అభిమానం -మంత్రినారాయణ

(మొదటి పేజీ తరువాయి)

పంచి ఆటలాడించారు. మంత్రితో ఫోటోలు దిగేందుకు మహిళలు చిన్నారులు పోటీపడ్డారు. అక్కడి వారందరినీ ఉల్లాసంగా పలకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్కుల్లో పిల్లల ఆటాపాటలు, కేరింతలు చూస్తుంటే చాలా ఆనందంగా ఉందన్నారు. పలు ప్రాంతాల్లో యాభై పార్కులను అన్ని హంగులతో ఆధునీకరిస్తున్నామని తెలిపారు. ఇందులో 30 పార్కుల్లో పనులు పూర్తిచేసి ప్రారంభించామన్నారు. సిటీ పరిధిలోని 54 పాఠశాలలను కూడా ఆధునీకరిస్తున్నామని తెలియజేశారు. నిరుపయోగంగా మారిన విఆర్ హైస్కూల్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేసామన్నారు. ఈ స్కూల్లో నిరుపేద పిల్లలకు అడ్మిషన్స్ కల్పించామని తెలిపారు. రూ.50 కోట్లతో రామిరెడ్డి కాలువ , ఉయ్యాల కాలువ, కల్లప్ప కాలువ ఆధునికరణ పనులకు టెండర్లు పిలుస్తామన్నారు. కొద్దిగా ఓపిక పడితే సీఎం చంద్రబాబు నాయుడి సమర్ధ పాలనతో మళ్ళీ మంచిరోజులు వస్తాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ కుమార్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపక అనురాధ,టిడిపి సీనియర్ నేత విజయభాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి,6వ డివిజన్ కార్పొరేటర్ మస్తానమ్మ,డివిజన్ ఇంచార్జి కొండ ప్రవీణ్, పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

రొట్టెల పండుగ ఏర్పాట్లు పూర్తి కావాలి

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్తను ఏరివేయాలన్నారు. పారిశుధ్యం పై ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తేనే ఇటువంటి పండుగల్లో భక్తులు సంతృప్తి చెందుతారన్నారు. వివిధ శాఖలకు కేటాయించిన పనులను ఈనెల 30వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ రొట్టెల పండుగకు విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అదే సమయంలో నెల్లూరు నగరంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విశేష సంఖ్యలో హాజరయ్యే మహిళా భక్తులకు అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, ఇంతియాజ్, మున్సిపల్ కమిషనర్ నందన్, ముస్లిం పెద్దలు సయ్యద్ అబూబకర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు..

ఎన్‌సిసి క్యాంపుల ప్రధాన లక్ష్యం దేశ సేవ

(మొదటి పేజీ తరువాయి)

వారిలో ఐక్యత, క్రమశిక్షణ,దేశభక్తి, సేవా భావం, సామాజిక సేవా దృక్పథం, పోరాట పటిమ, నాయకత్వ లక్షణాలు, సామాజిక సేవ, ఫైరింగ్, ఆయుధ శిక్షణ తదితర అంశాలపై చక్కటి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని క్యాంప్ కమాండెంట్ గణేష్ గౌదంగవే అన్నారు. శారీరక దారుడ్యం, యోగాసనాలు, ఫైరింగ్ శిక్షణ,పేరేడ్ ట్రైనింగ్, డ్రిల్, వ్యక్తిత్వ వికాస అభివృద్ధి, సామాజిక అవగాహన, రిగ్గింగ్, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ చర్యలు, ఆరోగ్యము పరిశుభ్రత, షిప్ మోడలింగ్, ఎన్సిసి జనరల్, సీమ్యాన్షిప్ తదితర అంశాలపై అసోసియేట్ ఎన్ సి సి అధికారులు, పిఐ స్టాఫ్ శిక్షణ ఇచ్చారు. సీనియర్ డివిజన్ సీనియర్ వింగ్ క్యాడెట్లకు త్వరలో జరగబోవు ఇంటర్ గ్రూప్ కాంపిటేషన్ (ఐజిసి), నవ సైనిక్ క్యాంపులకు ఎంపికయ్యే విధంగా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. కొంతమంది క్యాడెట్ లను కృష్ణపట్నం పోర్టుకు క్షేత్ర పర్యటన నిమిత్తం సందర్శింపజేసి షిప్పులను ప్రత్యక్షంగా చూపించి వాటి గురించి క్యాడెట్లకు అవగాహన కల్పించడం జరిగింది. క్యాడెట్లు నౌకలను సందర్శించి ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా తిలకించి పులకించారు.ఎన్సిసి జనరల్, సోషల్ అవేర్నెస్ కమ్యూనిటీ డెవలప్మెంట్ అంశాలపై ఉపన్యాసం ముఖ్య అతిథులచే ఇప్పించడం జరిగింది. అనంతరం క్యాడేట్లకు గేమ్స్ అండ్ స్పోర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. క్యాడెట్లు అత్యంత ఆనందోత్సాహాలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.

కావ్య క్రిష్ణారెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

పరామర్శించారు. ముందుగా ఖాదర్ బాషా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టు బషీర్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ప్రమాద కారణాలను అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తలు పాటించి త్వరగా కోలుకోవాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, పట్టణ మైనార్టీ అధ్యక్షులు రహీం, టిడిపి నాయకులు,తిరివీది ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు దేవకుమార్,పట్టణ మహిళా అధ్యక్షురాల అర్షియా బేగం,స్థానిక వార్డు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు మాత్రమే విఆర్ హైస్కూల్లో ప్రవేశాలు- మంత్రినారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డితో కలిసి అభివృద్ధి పనులు పరిశీలించిన మంత్రి విఆర్ హైస్కూల్లో ఆధునీకరించిన పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నుడా చైర్మన్ నేటి తన ఉన్నత స్థితికి కారణమైన విద్యా బుద్ధులు నేర్పినటువంటి వి ఆర్ సి పాఠశాలను అభివృద్ధి చేయటం కనీస బాధ్యతగా భావించి ఆధునికరించినట్లుగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరు వి ఆర్ హై స్కూల్లో చేస్తున్న అభివృద్ధి పనుల పురోగతిని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి లతో కలసి మంత్రి నారాయణ పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణమాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వినూత్నంగా ప్రవేశపెట్టిన పి-4పద్ధతిలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికికృషి చేస్తున్నామన్నారు. చిన్నతనంలో తనకు విద్యాబుద్ధులు నేర్పించి ప్రస్తుత స్థితికి కారణమైన వి ఆర్ సి పాఠశాలను అభివృద్ధి చేయటం కనీస బాధ్యతగా భావించానని, ఇందుకు తన కుమార్తెలు ముందుకు వచ్చి విఆర్‌సి ఆధునీ కరణలో భాగం పంచుకున్నారన్నారు. పేద, నిరుపేద విద్యార్థులకు ప్రాధాన్యతనిచ్చి వారికి అడ్మిషన్లు కల్పించడం జరిగిందన్నారు. అయితే అడ్మిషన్ల కోసం విపరీతమైన డిమాండ్ వచ్చిందన్నారు. దాంతో ఒకటి నుండి 9వ తరగతి వరకురెండు సెక్షన్లకు బదులుగా మూడు సెక్షన్లు ప్రారంభిస్తున్నామని తెలిపారు. వచ్చిన దరఖాస్తుల్లో అతి పేద విద్యార్థులను గుర్తించి ప్రవేశాలు కల్పించామన్నారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తిచేసి అతి తొందరలో క్లాసులు ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం అందించే యూనిఫామ్ కు అదనంగా నారాయణ విద్యాసంస్థల ద్వారా మరో నాలుగు జతలు యూనిఫామ్ ను అందిస్తామని, అదేవిధంగా పాఠశాలకు దగ్గరగా ఉన్న విద్యార్థులకు ఉచిత సైకిళ్లు అందిస్తామన్నారు. దూర ప్రాంత విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. అలాగే నారాయణ విద్యాసంస్థల ద్వారా అవసరమైన ఫ్యాకల్టీ, బుక్స్ అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి 4 విధానంలో పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పారిశ్రామికవేత్త డి ఎస్ ఆర్ గ్రూపు ఆధ్వర్యంలో రెండు పాఠశాలను ఆధునికరిస్తామన్నారు. పేదరికంలో పుట్టిన వారు పేదరికంలోనే మగ్గిపోకూడదనే ఉద్దేశంతో, విద్య ద్వారానే ఉన్నత స్థితికి ఎదుగుతారని భావించి, కేవలం పేదల కోసమే విఆర్సి పాఠశాలను మంత్రి నారాయణ ఆధునికరించారని రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. నిరుపేదల చదువు కోసం ఇంత పెద్దఎత్తున కోట్ల రూపాయల నిధులువెచ్చించి విఆర్సి పాఠశాలకు పూర్వవైభవం తెస్తున్న మంత్రి నారాయణ యని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. కేవలం సంవత్సర కాలంలోనే మంత్రి నారాయణ చేసిన అభివృద్ధి పనులు అందరి కళ్ళ ముందు కనబడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి,డివిజన్ ప్రెసిడెంట్ ,క్లస్టర్ ఇంచార్జ్,టీడీపీ నేతలు,కార్పొరేషన్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

అందరి సహకారంతో పార్టీ బలోపేతం

విశాలాంధ్ర-ముత్తుకూరు: సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి సహకారంతో మండలంలోని పార్టీ నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా ఎంపికైన మండల టిడిపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నీలంమల్లికార్జున యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మాచి రెడ్డి శ్రీధర్ రెడ్డిలు తెలిపారు. అధికారికంగా పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ప్రకటించిన అనంతరం తొలిసారిగా ఆదివారం మామిడిపూడి, ముత్తుకూరులోని మధుర నగర్‌లలో టిడిపి కార్యకర్తలు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తమకు అప్పగించిన బాధ్యతలను తప్పనిసరిగా పాటిస్తామన్నారు. పార్టీ అభివృద్ధితో పాటు, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కూడా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం జరుగుతుందని తెలిపారు. అలాగే సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శృతి రెడ్డిల సహాయ సహకారాలు తీసుకుని పనిచేయడం జరుగుతుందని వారు తెలిపారు. మత్స్యకార సంఘం అధ్యక్షులు అక్కయ్య గారి ఏడుకొండలు ఆధ్వర్యంలో అధ్యక్ష కార్యదర్శులకు సన్మాన కార్యక్రమం జరిగింది. మామిడిపూడిలో జరిగిన కార్యక్రమంలో నాయకులు సుబ్బారావు, వేలపాలెం సతీష్, కాకి బాబు, రావూరు హరేంద్ర నాథ్ రెడ్డి, కామిరెడ్డి ప్రతాప్ రెడ్డి, చిల్లకూరు శ్రీనివాసులు రెడ్డి, రామిరెడ్డి శరత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ముత్తుకూరులో జరిగిన కార్యక్రమంలో ని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దళిత యువకులపై పోలీసు దాష్టీకానికి నిరసనగా 28న చలో తెనాలి

విశాలాంధ్ర-కందుకూరు : తెనాలిలో దళిత ముస్లిం యువకులపై దాడి చేసిన పోలీస్ సిఐలు రాములు నాయక్, రమేష్ బాబులను అరెస్టు చేయాలని డిమాండ్‌తో ఈనెల 28న చలో తెనాలి కార్యక్రమం జరుగుతుంది. చలో తెనాలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరపత్రాలను కందుకూరు అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ గత నెలలో తెనాలి అయితనగర్ కు చెందిన దళిత ముస్లిం యువకులను రౌడీల పేరుతో తెనాలి 2 టౌన్ సీఐ గ్రాములు నాయక్ 3 టౌన్ సిఐ రమేష్ బాబులు నడిరోడ్డుపై తాలిబన్ తరహా కిరాతక ఖాకీ లాఠీలతో హింసించారన్నారు. నేరాలకు న్యాయస్థానాలు శిక్షలు విధించాలి కానీ పోలీసులకు శిక్షించే అధికారం లేదన్నారు. పోలీస్ అధికారులు కేసులు నమోదు చేసి కోర్టులో నిరూపించి శిక్షలు వేయించాలే కానీ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే అధికారం పోలీసులకు లేదన్నారు. బాపట్ల జిల్లా రేనంగి వరం పోలీస్ స్టేషన్లో దళితుడు గొల్లమూడి తిరుపాలును పోలీస్ స్టేషన్లో కొట్టిన రేనంగి ఎస్సై బలగాని జగన్మోహన్రావుకు మరో హెడ్ కానిస్టేబుల్ కాసా కిరణ్ కుమార్ లకు గత సంవత్సరం ఒంగోలు ఎస్సీ ఎస్టీ కోర్టులో మూడు సంవత్సరముల జైలు శిక్ష విధించిందన్నారు. %ాజ చీూ% (20/2017 జడ్జిమెంట్ ఫిబ్రవరి 26వ తేదీ 2024 వ సంవత్సరం) పోలీసులకు కొట్టే హక్కు ఉంటే ఒంగోలు ఎస్సీ ఎస్టీ కోర్టు ఎస్సై హెడ్ కానిస్టేబుల్ లకు శిక్ష ఎందుకు వేసిందన్నారు. గత ప్రభుత్వంలో రఘురామ కృష్ణరాజును సిబిసిఐడి విచారణలో రహస్యంగా ఆఫీసులో పోలీసులు కొట్టారని ప్రస్తుత ప్రభుత్వం విచారణ జరిపి ఇప్పుడు కేసు నమోదు చేసి ఎందుకు విచారణ జరుపుతుందన్నారు. డీజీపీ కావలసిన దళితుడైన పివి సునీల్ కుమార్‌ను ఎందుకు సస్పెండ్ చేసిందన్నారు. రఘురామ కృష్ణరాజును విచారణలో భాగంగా పోలీసులు కొడితే డిజిపి స్థాయి అధికారి దళితుడైన సునీల్ కుమార్‌ను సస్పెండ్ చేయడం తెలుగుదేశం ప్రభుత్వ ద్వంద్వ నీతికి నిదర్శనం అన్నారు. పోలీసులు కొడితే తప్పేమిటి నేరానికి కులం మతం ఉండదు అన్న హెూం మంత్రి మరియు రాజ్యాంగ నిపుణురాలు వ్యాఖ్యలు. ఇటీవల కర్నూలు జిల్లా ఆదోనిలో కూటమి ప్రభుత్వ ఏడాది సంబరాలలో బిజెపి ఎమ్మెల్యే పార్థసారథి మాదిగ కులానికి చెందిన సర్పంచిని వేదిక మీదకు పిలవకుండా క్రిస్టియన్ అని అవమానించడం తెలుగుదేశం పార్టీకి చెందిన రాష్ట్ర మహిళ నాయకురాలు సర్పంచి ఎస్సీ అని చెప్పి అవమానించడం వేదిక పైకి పిలవకపోవడం కులం మతం వలనేనని హెూం మంత్రి తెలుసుకోవాలన్నారు. రెండు నెలల క్రితం ఒంగోలులో తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ రౌడీ షీటర్ వీరయ్య చౌదరి హత్య జరిగితే హుటా హుటిన అర్ధరాత్రి హెూం మంత్రి అనిత ఎందుకు వచ్చారన్నారు. తెనాలి రౌడీ గంజాయి బ్యాచ్ అంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా మాజీ రౌడీ షీటర్ వీరయ్య చౌదరి అంత్య క్రియలకి ప్రభుత్వ హెలికాప్టర్లో రావటం వెనక రహస్యం ఏమిటి అన్నారు. నేరానికి కూడా కులం మతం ఉంటుందన అగ్రకుల నేరస్తులకు పై ఉన్న ప్రేమ దళిత కుల నిందితులపై ప్రభుత్వానికి ఉండదన్నారు. కావున పోలీస్ దాష్టీకానికి మరియు హెూం మంత్రి అనిత వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 28వ తేదీన తెనాలిలో జయప్రదం చేయవలసినదిగా దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర జేఏసీ గౌరవ అధ్యక్షులు పాలేటి కోటేశ్వరరావు, కందుకూరు డివిజన్ మాల ఉద్యోగుల సంఘం మరియు మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు లింగా బత్తిన బ్రహ్మయ్య, దారా అంజయ్య కట్టా రమేష్, దమ్ము థామస్, పత్రె శ్రీనివాసులు, రిటైర్డ్ డిఈఈ చెక్క సింగయ్య, పంది కోటేశ్వరరావు, దాసరి మల్లికార్జున, ఆర్టీసీ ఆదినారాయణ, కోచింగ్ సెంటర్ రమణ, కాంపౌండర్ కోటేశ్వరరావు మెండెం మాల్యాద్రి మీసేవ మల్లికార్జున తదితరులున్నారు.

సీనియర్ పాత్రికేయులు కుటుంబానికి బీద, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పరామర్శ

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణ సీనియర్ పాత్రికేయులు (వార్త) విలేకరి ఓలేటి నాగేశ్వరరావు ఇటీవల అకాల మరణం చెందడంతో రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు యాదవ్,కావలి నియోజకవర్గ శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి స్థానిక నేతలతో కలిసి ఆదివారం పట్టణంలోని నాగేశ్వరరావు నివాసానికి విచ్చేసి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా బీద మస్తాన్ రావు యాదవ్,ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మాట్లాడుతూ సీనియర్ పాత్రికేయుడుగా ఓలేటి నాగేశ్వరరావు సమాజానికి, పాత్రికేయ రంగానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. నాగేశ్వరరావు అకాల మృతి జర్నలిజానికి తీరని లోటు అని ఆయన క్రమశిక్షణ కలిగిన పాత్రికేయుడిగా జర్నలిజంలో రాణించారని తెలిపారు. నాగేశ్వరరావు మృతి వ్యక్తిగతంగా తమకు కూడా తీరని లోటని ఆయన తమకు చిరకాల మిత్రుడుగా ఉన్నారని గుర్తు చేసుకున్నారు. భగవంతుడు ఆయన కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, మహిళా పట్టణ అధ్యక్షురాలు అర్షియాబేగం,తిరువీధి ప్రసాద్, రామకృష్ణ,పాత్రికేయులు,మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి శనివారం ఆదాయం రూ.11,50,640

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీలో కొలువుదీరి ఉన్న మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానంను దర్శించుకొనుటకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకొన్నారు.ఈ శనివారం భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవస్థానానికి వచ్చిన ఆదాయం రూ.11,50,640 ఆదాయం వచ్చినట్లు ఉపకమిషనర్, ఆలయ కార్యనిర్వాహనాదికారి ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ,9,150లు,కుంకుమార్చన ద్వారా రూ.22,040లు, తలనీలాలద్వారా రూ.61,975లు, వాహన పూజలద్వారా రూ.5,840లు, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.4,27,700లు, స్థల పురాణం ద్వారా రూ.760లు, రూముఅద్దెలు ద్వారా రూ.33,410లు, కవర్లు ద్వారా రూ.8,100,లడ్డూ ప్రసాదం ద్వారా రూ2,45,940లు,అన్న ప్రసాదముద్వారా రూ.3,15,215, ఇతర విరాళాలు ద్వారా రూ.16,510,వివాహాల ద్వారా 4,000లు,మొత్తం రూ.11,50,640 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్. చంద్రశేఖర్ తెలిపారు.

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

విశాలాంధ్ర-బిట్రగుంట : భవన నిర్మాణకార్మికులకు గతప్రభుత్వం రద్దుచేసిన జీవో నంబరు:12,14ను పునరుద్ధరించిప్రస్తుత ప్రభుత్వంఅమలుచేస్తున్నఅన్ని సంక్షేమపథకాలు వారికిఅందేలా చూడాలని భవననిర్మాణ కార్మిక సంఘంజిల్లాఅధ్యక్షుడుచాన్ బాష డిమాండు చేశాడు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై బోగోలు మండలం విశ్వనాథ రావుపేటలోని సిఐటియు కార్యాలయంలో ఆదివారంనిర్వహించినమండల సభలో ఆయన మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి రద్దుచేసిన సంక్షేమ పథకాలు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును తిరిగిఅమలు చేయడంతోపాటు60 సంవత్సరాలుదాటినప్రతి కార్మికునికి పదివేలరూపాయలు పెన్షను మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి అల్లాడిగోపాల్, బోగోలు మండల నాయకులు చల్లానరహరి, తుమ్మల వెంకయ్య, తుమ్మల సీనయ్య,బాదుల్లా,అన్వరుభాష, పోట్లూరు శ్రీనివాసులు,రామయ్య భవన నిర్మాణకార్మికులు,ఆటో కార్మికులుతదితరులుపాల్గొన్నారు.

టిడిపి మనుబోలు మండల అధ్యక్షునిగా :పొన్నూరు ఎంపిక

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండల టిడిపి అధ్యక్షులుగా పొన్నూరు రామకృష్ణయ్యను ఆదివారం ఎంపిక చేశారు. స్థానిక కాగితాలపూరు రోడ్డు తోటలోని సర్వేపల్లి అబ్జర్వ్ సమక్షంలో ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా సర్వేపల్లి ఎన్నికల అబ్జర్వర్ పెంచలయ్య మాట్లాడుతూ వయసులో పెద్ద అనుభవం గల వ్యక్తికి మండల అధ్యక్షుడు పదవి ఏకగ్రీవంగా ఎన్నిక సంతోషకరం అన్నారు. ప్రతి ఒక్క టీడీపీ నాయకులు ఆయనకు సహకరించాలని కోరారు. ఎంతో కాలంగా పార్టీకి సేవ చేస్తూ వస్తున్న పొన్నూరు కు పదవి దక్కడం ప్రతి ఒక్కరు హర్షించదగ్గ విషయం అన్నారు. మనుబోలు మండల అప్జర్వర్ కోటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గర్వం లేని వ్యక్తి పొన్నూరు అని అన్నారు. ఆయన ఆశయాలను తాము కూడా ఆదర్శంగా తీసుకొని వెళ్తున్నామన్నారు. క్రమశిక్షణ, సీనియార్టీ కలిగిన వ్యక్తికి పదవి రావడం అభినందనీయం అన్నారు. మండల అధ్యక్షుడు పొన్నూరు రామకృష్ణయ్య మాట్లాడుతూ మా పెద్దాయన ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆదేశాల మేరకు తాను ఈ పదవి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతానికి నువ్వు అధ్యక్షునిగా ఉండు అని సోమిరెడ్డి చెప్పారని వయసు సహకరించకపోయిన ఆయన మాట మీద గౌరవంతో తాను ఈ పదవి చేపట్టడం జరిగిందని అన్నారు. అదేవిధంగా మండలంలో సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తాం అన్నారు. తన మీద నమ్మకంతో ఎమ్మెల్యే సోమిరెడ్డితో పాటు నాకు సహకరించిన ప్రతి ఒక్క నాయకుడికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మండల ప్రధాన కార్యదర్శి గా కడియాల మధు నాయుడు ఎంపికయ్యారు. వారిద్దరిని నాయకులు శాలువా బొకే పూలమాలతో ఘనంగా సత్కరించారు.నూనె లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ నాయుడు, మస్తాన్ నాయుడు, చదలవాడ కృష్ణ నాయుడు, శివుడు రాజా గౌడ్, పూడ్ల రామ్మోహన్ రెడ్డి,సాని వెంకట రమణయ్య, యానాది నాయుడు, ఉడతా విజయ్ యాదవ్, కలికి వేణుగోపాల్ రెడ్డి, మేడికొండ రామానాయుడు, దొడ్డపనేని రామానాయుడు, మల్లికార్జున్ రెడ్డి, ఆదినారాయణరెడ్డి, పొన్నూరు అశోక్, ఎంట్రపాటి మహేంద్ర, ఉడతా మస్తానయ్య,ఉడత రాజేంద్ర,రామ్మోహన్ రెడ్డి,చల్లగిరి చిట్టిబాబు, ఏకుల సురేష్,లక్ష్మీ నర్సాపురం సర్పంచ్ సునీల్, సుధాకర్ రెడ్డి, హనుమంత నాయుడు, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నార్త్ కోచింగ్ సెంటర్ల మోసపూరిత ప్రకటనలు నమ్మద్దు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నార్త్ నుంచి వచ్చిన కొన్ని మోసపూరిత విద్యాసంస్థలు తమకు జాతీయ స్థాయిలో ర్యాంకులు వచ్చాయని, నెల్లూరు నారాయణ కళాశాలలో చదివిన విద్యార్థులు సాధించిన ర్యాంకులు తమవని చెప్పుకొని చేస్తున్న మోసపూరిత ప్రకటనలను నమ్మొద్దని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానికహరినాథపురంలోని నారాయణకళాశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీట్ 2025లో నారాయణ విద్యాసంస్థలవిద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులను సాధించడం జరిగిందన్నారు. తమ విద్యార్థులు సాధించిన జాతీయ స్థాయి ర్యాంకులను తమవిగా చెప్పుకుంటూ ఓ విద్యాసంస్థ మోసపూరిత ప్రకటనలు చేస్తుందని వాటిని విద్యార్థుల తల్లిదండ్రులు నమ్మొద్దన్నారు. నారాయణ మెడికల్ అకాడమీకి చెందిన విద్యార్థులు నీటి 2025 పరీక్ష ఫలితాల్లో 1000 లోపు 9 ర్యాంకులు కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. ఓపెన్ క్యాటగిరీలో 161, 253,323, 515,546,563, 804,955, 962 ర్యాంకులు నారాయణ విద్యాసంస్థలకే దక్కాయి అన్నారు. అలాగే వివిధ కేటగిరీల్లో వందలోపు 13, 17, 38 వంటి మూడు ర్యాంకులు సాధించి జాతీయస్థాయిలో మరోసారి నారాయణ విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచారన్నారు. ఇటీవల విడుదలైన నీట్ 2025 ఫలితాలలో తమ విద్యార్థుల ర్యాంకులను దక్షిణాది నుంచి వచ్చిన ఓ విద్యా సంస్థ తమ విద్యార్థులను ప్రలోభ పెట్టి వారు సాధించినట్టుగా ప్రకటించుకున్నారన్నారు. ఇటువంటి మోసపూరిత ప్రకటనలను విద్యార్థుల తల్లిదండ్రులు నమ్మొద్దని, నారాయణ విద్యాసంస్థలు అన్ని పోటీ పరీక్షలలో అగ్రస్థానంలో నిలవడం తట్టుకోలేని ఆయా విద్యా సంస్థల యాజమాన్యం ఇటువంటి మోసపూరిత కుట్రలు చేయడం దౌర్భాగ్యం అన్నారు. నెల్లూరులో ఎన్నడూ లేని నీచ సంస్కృతికి ఆ విద్యాసంస్థలు శ్రీకారం చుట్టడం బాధాకరమన్నారు. అటువంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు అలా అటువంటి ప్రలోభాలకు గురి కావద్దని విజ్ఞప్తి చేశారు. అనంతరం ర్యాంకులు విద్యార్థులు మాట్లాడుతూ ఓ విద్యా సంస్థ తమను ప్రలోభ పెట్టి తమతో మోసపూరిత ప్రకటనలు చేయించారని వివరించారు. తాము నారాయణ విద్యా సంస్థలలో స్కూలుస్థాయి నుండిచదువుకుంటున్నామని నారాయణ విద్యాసంస్థల అధ్యాపకుల పర్యవేక్షణ వల్లే తాము ఇంతటి ఘన విజయం సాధించగలిగామని చెప్పారు. ఈ సమావేశంలో డీన్లో కోడ్ డీన్లు ఏజీఎంలో ప్రిన్సిపాల్ లు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గురుపౌర్ణమి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మండలంకొండ బిట్రగుంట సమీపంలోని ద్వారకానగరుశ్రీషిరిడిశేషసాయి బాబామందిరంలో29వ గురుపౌర్ణమివేడుకలను,విగ్రహ ప్రతిష్ట నిర్వహించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రజతోత్సవ వేడుకలను జులై 8,9,10 తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఆదివారం బాబా మందిర కమిటీ తీర్మానించింది. ఈసందర్భంగా శేషసాయి మందిర వ్యవస్థాపక అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ట నిర్వహించి 25సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహించే గురుపౌర్ణమి రజతోత్సవాలను ఘనంగా నిర్వహించాలనితీర్మానించామన్నారు.మూడవరోజయినజులై10నగురువారం విశేష మహా అన్నదాన కార్యక్రమం, ఆధ్యాత్మిక మహాసభ, మధ్యాహ్నంమూడు గంటలకు రాష్ట్రస్థాయి ఎద్దులచే బండలాగు బల ప్రదర్శన, బజన,కోలాట సాంస్కృతిక కార్యక్రమాలునిర్వహించడం జరుగుతుందన్నారు.మూడు రోజులపాటు నిర్వహించే ఉత్సవాలలో వేలాదిమంది భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని కోరారు.చివరి రోజు రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు బలప్రదర్శన కార్యక్రమాన్ని కావలి శాసనసభ్యుడు దగుమాటి వెంకట కృష్టారెడ్డి పలువురు రాజకీయ ప్రముఖులు పర్యవేక్షిస్తారని తెలిపారు.

కావలిలో విద్యుత్ కోతలు ..ఉక్కపోతతో అల్లాడిపోతున్న ప్రజలు

విశాలాంధ్ర-కావలి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కరెంటు కోతలు ఉండవని ప్రకటించినా కావలిలో మాత్రం సమయం సందర్భం లేని విద్యుత్ కోతలతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారు.పై పెచ్చు ఎండా కాలం కావటంతో భానుడు భగభగలతో ఉక్కపోతతో పిల్లలు, పెద్దలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దీంతో విద్యుత్ అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పట్టణంలో శుక్రవారం అర్ధరాత్రి దాటాక సుమారు ఒంటిగంట నుండి తెల్లవారి 7 గుంటల వరకు విద్యుత్ కట్ చేయడంతో పట్టణంలో ప్రజలు నిద్రాహారాలు మాని దోమలతో కుట్టించుకుంటూ చంటి పిల్లలు, వృద్ధులు, పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని పరిస్థితి ఉంది. దీంతో విద్యుత్ శాఖ పై ప్రజలు దుమ్మెత్తి పోశారు. అసలు కూటమి ప్రభుత్వానికి విద్యుత్ అధికారులు అవలంబిస్తున్న చర్యలు సమయం సందర్భం లేని విద్యుత్ కోతలతోనే చెడ్డ పేరు తెచ్చేలా ఉన్నాయని మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు ఇబ్బందులు కలిగించకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

24న నెల్లూరుకి వైయస్ షర్మిల రాక

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఈనెల 24వ తేదీమంగళ వారంలోని నెల్లూరు ఇందిరా భవన్ లోజరుగు నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీవిస్తృత స్థాయిసమావేశంకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి,ఇతం రాష్ట్ర స్థాయి నేతలు హాజరవుతారు. కావున నియోజకవర్గ సమన్వయ కర్తలు, రాష్ట్ర, జిల్లా స్థాయి వివిధ కమిటీల్లో ఉన్న నాయకులు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు, మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు,జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, విద్యార్థి, యువత, మహిళ. రైతు, కార్మిక, సేవాదళ్, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ లు పార్టీ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులుచేవూరు దేవకుమార్ రెడ్డి పిలుపు నిచ్చారు.

కావలిలో రాష్ట్ర స్థాయి బాడీబిల్డింగ్ పోటీలు

విశాలాంధ్ర-కావలి : నెల్లూరు జిల్లా బాడీబిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కావలిలోని బృందావనం కళ్యాణ మండపంలో ఈ ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి 'మిస్టర్ సింహపురి స్టీల్ మెన్ బాడీబిల్డింగ్ ఛాంపియన్‌షిప్ 2025' రాష్ట్రస్థాయి పోటీలు వైభవంగా నిర్వహించనున్నారని ఆంధ్రప్రదేశ్ స్టేట్ బాడీబిల్డింగ్ ప్రోగ్రాం ఆర్గనైజర్, నెల్లూరు జిల్లా బాడీబిల్డింగ్ సెక్రటరీ బి. జగన్ వెల్లడించారు.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఇండియన్ బాడీబిల్డర్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ స్వామి రమేష్ కుమార్, ఆంధ్ర బాడీబిల్డర్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీనివాసరాజు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, కావలి ఆర్డీఓ వంశీకృష్ణ, డి.ఎస్.పి కూడా ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 150 మంది క్రీడాకారులు 10 విభాగాలలో పోటీపడతారని తెలిపారు. ప్రతి రౌండ్‌లో ఐదు బహుమతులు అందజేయబడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో పేరొందిన బాడీబిల్డర్లు ఈ పోటీలలో పాల్గొనడం శుభ పరిణామం అని వారు అన్నారు. ఒకప్పుడు భారతదేశం నుండి బాడీబిల్డర్లు తక్కువగా ఉండేవారని, నేడు అంతర్జాతీయ స్థాయిలో భారతీయ బాడీబిల్డర్లకు మంచి పేరుందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ పోటీలలో మహిళల ఫిజిక్ మోడలింగ్‌కు విశేష ప్రాధాన్యత ఇవ్వబడుతుందని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఈ పోటీలకు సహకరించిన వివిధ పార్టీ నాయకులకు, వైద్యులకు, దాతలకు నెల్లూరు జిల్లా బాడీబిల్డింగ్ అసోసియేషన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ బి. జగన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ఉమెన్ మోడల్ ఫిట్‌నెస్ ఏషియన్ గోల్డ్ మెడలిస్ట్ సంజన (ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్), అర్జున్ అవార్డు గ్రహీత నేషనల్ భాస్కరన్ పాల్గొననున్నారు.

రామతీర్థంలో రామలింగేశ్వరునికి రావణ సేవ

విశాలాంధ్ర-విడవలూరు : మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి శనివారం రాత్రి స్వామివారికి నామల సేవస్వం గౌడ్ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు గణపతి స్వామి అమ్మవార్లకు పుణ్య వాసం వృద్ధాభిషేకాలు కుంకుమార్చనలు నివేదన బౌకరణ పూజలు చేశారు అనంతరం రామతీర్థం పురవీధుల్లో తొలిత దినపక్ష ఉత్సవాలను నిర్వహించారు అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన రావణ వాహనంపై స్వామి అమ్మవారి గ్రామంలో ఊరేగించారు ఈ వేడుకలు ఆలయ ఈవో బొగల మల్లికార్జున రెడ్డి గుమస్తా వెంకటేశ్వర్లు చైర్మన్ సురేష్ టిడిపి మండల ఇంచార్జ్ కడపల శ్రీధర్ రెడ్డి ఆవుల వాసు బెజవాడ వంశీకృష్ణారెడ్డి రమేష్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కాకాణి గోవర్ధన్ రెడ్డిని జులై 3న కలవనున్న వైఎస్ జగన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :జులై 3వ తేదీన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరు జైలులోని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కలవనున్నట్లు వేసీపీ నేతలు తెలియజేశారు. నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురాం,మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, నెల్లూరు సిటీ సమన్వయకర్త ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ గూడూరు సమన్వయకర్త మేరుగ మురళీధర్, సూళ్లూరుపేట సమన్వయకర్త కిలివేటి సంజీవయ్యార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి జిల్లాకు విచ్చేస్తున్నారు అన్న సమాచారం వచ్చిన ప్రతిసారి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై పోలీసులు పిటి వారెంట్ జారీ చేసి మరో చోటుకి తరలించే ప్రయత్నం చేయడం సరికాదని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఎలాంటి అడ్డంకులు సృష్టించిన జులై 3న జగన్మోహన్ రెడ్డి జిల్లాకు విచ్చేసి కాకాణి గోవర్ధన్ రెడ్డితో ములాకత్ లో భాగంగా జిల్లా జైల్లో కలుస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వం కాకాణి గోవర్ధన్ రెడ్డి పట్ల వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని కాకాణి పూజిత అన్నారు. తన తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి మొదటినుంచి వైసీపి క్యాడర్ మొత్తం అండగా నిలబడడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.జులై 3 వైఎస్ జగన్ జిల్లాకు విచ్చేసి తన తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని పరామర్శిస్తుండడం తమకెంతో ధైర్యంగా ఉందన్నారు.

ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాకాణి గోవర్ధన్ రెడ్డి పై అక్రమ కేసులు ఒకదాని తర్వాత మరొకటి నమోదు చేసి పోలీసులు అక్రమంగా గోవర్ధన్ రెడ్డిని నిర్బంధంలో తీసుకోవడందుర్మార్గమన్నారు.జులై 3వ తేదీన.. వైయస్ జగన్మోహన్ రెడ్డి గోవర్ధన్ రెడ్డితో జిల్లా జైల్లో ములకత్ అయ్యిఅనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్సిపి నేతలపై పెడుతున్నఅక్రమకేసులను నిలిపివేయాలన్నారు. లేదంటే తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత చోటుచేసుకుని ఆ పార్టీపై ప్రజలే తిరుగుబాటు చేసే రోజు తప్పకుండా వస్తుందని హెచ్చరించారు.

స్వామికి నిస్వార్థ సేవ చేసేవారికే కమిటీలో అవకాశం : మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: మూడేళ్లకు ఒకసారి జరిగే ద్రౌపతిదేవి సమేత శ్రీ కృష్ణధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాలకి భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొంగూరు నారాయణ సూచించారు.మూలాపేటలోని ద్రౌపతిదేవి సమేత శ్రీ కృష్ణధర్మరాజు స్వామి దేవస్థానం ఫెస్టివల్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో మంత్రికి నూతన కమిటీ, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలో అయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు జరగనుండటంతో 18 మంది సభ్యులతో ఫెస్టివల్ కమిటీని ఏర్పాటు చేసామని తెలిపారు.ఆలయానికి సేవలందించే వారిని కమిటీలో నియమిచ్చినట్లు వివరించారు. మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ ఆలయ బ్రహ్మోత్సవాలు చాలా విశిష్టమైనవి.. భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉందన్నారు.ఈ నెల25 నుంచి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలకి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. 21 రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల్లో భక్తులను ఆకట్టుకొనేలా మహాభారత ఘట్టాలు ఉండబోతున్నాయని మంత్రి వెల్లడించారు.జులై 5వ తేదీ నిర్వహించనున్న తపస్సు మాను ఉత్సవం ప్రధానమైనదన్నారు. 13వ తేదీ అగ్నిగుండ ప్రవేశ ఘట్టం కన్నుల పండుగగా జరిపిస్తామని తెలిపారు. వేసవి దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ,భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని నూతన కార్యవర్గానికి ఆయన సూచించారు. రద్దీకి తగ్గట్టుగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ,శానిటేషన్ పై ప్రత్యేక ద్రుష్టి పెట్టమని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి పూర్తి సహాయసహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ నగర్ ,టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ,మాజీ జెడ్పిటిసి విజేతరెడ్డి, నగరఅధ్యక్షుడు మామిడాలమధు తదితరులు పాల్గొన్నారు.

కోటూరుపల్లిలో తెల్లరాయి దందా..?

మామూళ్లు మత్తులో అధికారులు..!

విశాలాంధ్ర-కలువాయి : ఎలాంటి అనుమతులు లేకుండా తెల్లరాయి దందా కలువాయి మండలంలో జోరుగా సాగుతుంది.కలువాయి మండలంలోని కోటూరుపల్లిలో ఈ దందా జరుగుతుంది,ఎలాంటి లీజు పర్మిట్, ఎన్ఓసిలు వంటి అనుమతులు లేకుండా తెల్లరాయి ఖనిజాన్ని కొందరు వ్యక్తులు కొల్లగొడుతున్నారు.పొలాల్లో భారీ యంత్రాలతో గుంతలు తవ్వి తెల్ల రాయిని రాత్రుల్లో అక్రమ రవాణా చేస్తున్నారు. ఈ అక్రమ దందా వెనుక వెంకటరెడ్డిపల్లి, కోటూరుపల్లి పచ్చనేతల పొలాల్లో నుంచి భారీగా తెల్ల రాయిని తరలిస్తున్నారనే విమర్శలున్నాయి. మండల రెవెన్యూ అధికారులకు తెలిసినా అటు వైపు కన్నెత్తి చూడరు. కళ్ళ ముందే తెల్లరాయి లారీల్లో వెళ్తున్న పోలీస్, రెవెన్యూశాఖలకు మాత్రం కనపడడం లేదు. తెల్ల ఖనిజాన్ని కొల్లగొడుతున్నా అక్రమార్కుల పని మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉందని ప్రజలు అంటున్నారు. ఈ తెల్ల రాయి తరలింపులో సైదాపురంకి చెందిన కొందరు కలువాయి మండలం వెంకటరెడ్డిపల్లి, కోటూరుపల్లి వాళ్ళతో కలసి అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలున్నాయి. ఈ తెల్లరాయి అక్రమ రవాణాపై జిల్లా స్థాయి అధికారులు స్పందించి అడ్డుకట్టు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

24న బుగ్గేశ్వరస్వామి దేవస్థానంలో శివపార్వతుల కళ్యాణం

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలంలోని అకలి వలస శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి అభయారణ్యంలో వెలసిన శ్రీ బుగ్గేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 24వ తేది మంగళవారం నాలుగవ మాస శివరాత్రి సందర్భంగా స్వామికి ఉ: 8-30 గంటలకు పంచామృత అభిషేకం, రుద్రాభిషేకం, మహా పూర్ణాహుతి, ఉదయం 11-30లకు శ్రీ శివ పార్వతుల కళ్యాణం నిర్వహిస్తారు. కళ్యానానికి ము ఖ్యఅతిదులుగా వేంకటగిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ, నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ మెట్టుకూరు ధనంజయరెడ్డి, ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్ర దేవస్థాన పాలక వర్గ మాజీ చెర్మన్ చెన్నుతిరుపాల్ రెడ్డి, చెన్ను అశోక్ రెడ్డి పాల్గొంటారు.అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయి. కావున భక్తులు పాల్గొని స్వామి వారి కృపా కటాక్షలకు పాత్రులు కావాలని టిడిపి నేత మందాటి చంద్రమోహన్ యాదవ్ తెలిపారు.

నేడు ఫీజు పోరు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : బుర్రా

విశాలాంధ్ర-కందుకూరు : వైసీపీ అనుబంధ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 23వ తారీకున జరగనున్న ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో విద్యార్థి యువజనలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఫీజు రియంబర్స్మెంట్ను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసింది. నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా కల్లబొల్లి మాటలతో సంవత్సరకాలం కూటమి ప్రభుత్వం యువతను దగా చేసిందని విమర్శించారు.ఈనెల 23వ తారీఖున జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమం జరుగుతుంది. అనంతరం కలెక్టర్లకు వినతి పత్రం అందజేసి ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరటం జరుగుతుందని ఈ కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థులు యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

నేడు యువ పోరును విజయవంతం చేయండి :మేకపాటి

విశాలాంధ్ర-ఉదయగిరి : ఈనెల 23న రాష్ట్ర వైసీపీ పిలుపుమేరకు యువ పోరు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ఉదయం 9.30 జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో నిరుద్యోగులకు యువతకు విద్యార్థులకు హామీలు ఇచ్చి తుంగలో తొక్కిందని విమర్శించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి మహిళలు, యువకులు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై నిరసన తెలపాలని కోరారు.